# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 206 ఆదివారం 5 - 04 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# నిర్లక్ష్యపు ధోరణి సహించను

## కాంట్రాక్టర్లపై చంద్రబాబు

# సీరియస్...



**అమరావతి, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు.



# స్నేహమంటే ఇదేరా..!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్త చమురు, గ్యాస్ సంక్షోభానికి దారితీశాయి. ప్రపంచ ఇంధనంలో 20 శాతాన్ని రవాణా చేసే హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఈ ఉద్రిక్తత ప్రభావం ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారతదేశంపై పడింది. భారతదేశం తన ముడి చమురులో సుమారు 40-50 శాతాన్ని హోర్ముజ్ జలసంధి ద్వారానే దిగుమతి చేసుకుంటుంది. అయినప్పటికీ, ఇతర దేశాలతో పోలిస్తే భారత మార్కెట్లపై ఈ యుద్ధ ప్రభావం తక్కువగా ఉంది.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత తలెత్తిన అతిపెద్ద అంతర్జాతీయ సంక్షోభాన్ని భారతదేశపు బలమైన దౌత్యం అధిగమించింది. ప్రధాన దేశాలు సంక్షోభాన్ని

2లో



# ట్రంప్ నియంత్రణలో మోదీ,

**ఇడుక్కి:ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, అత్యంత అవమైనకరమైన విషయం ఏమిటంటే ట్రంప్‌ను 'సర్' అని ఆయన పిలుస్తారని చెప్పారు. మోదీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని విమర్శించారు. మోదీని ట్రంప్ నియంత్రిస్తున్నట్టే పినరయి విజయన్‌ను మోదీ నియంత్రిస్తున్నారని అన్నారు. కేరళంలోని ఇడుక్కిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, బీజేపీతో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కుమ్మక్కయిందని ఆరోపించారు. 'బీజేపీ, ఆర్‌ఎస్ఎస్, లెఫ్ట్ ఫ్రంట్ మధ్య సంబంధాలను ఇవాళ ప్రతి ఒక్కరూ చూడొచ్చు. లెఫ్ట్ ఫ్రంట్‌లో సిద్ధాంతాల కోసం ఎళ్లతరబడి పనిచేసిన అవకాశవాదులు కాని కొందరు ఇప్పుడు తమను పార్టీ వంచించిందని ఆవేదన చెందుతున్నారు' అని రాహుల్ తెలిపారు. బీజేపీ-ఆర్‌ఎస్ఎస్‌తో కుమ్మక్కయినందునే ఎల్‌డీఎఫ్ తన వామపక్ష భావజాలాన్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ఎప్పుడూ సైద్ధాంతిక ప్రత్యర్థిగా ఎల్‌డీఎఫ్‌తో పోరాడేదని, ఇప్పుడు ఎల్డీఎఫ్ మారిపోయిందని, ఎల్‌డీఎఫ్‌లో 'లెఫ్ట్' అనేదే లేదని, ఎన్నికల తర్వాత అందులో ఏదీ మిగలదని అన్నారు. కేరళలోని ప్రభుత్వాన్ని ఒక చీకటి

2లో

## జగన్ మావిగన్ వ్యాఖ్యలపై

# ఎంపీ శివనాథ్ రియాక్షన్



**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ సీఎం, వైసీపీ అధినేత నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మావిగన్ వ్యాఖ్యలపై ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఓ కామెడీ పీస్ జగన్ మోహన్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ రాష్ట్రానికైనా రాజధాని అంటే ఒక మహత్తర ప్రదేశమన్నారు. జగన్ రాజధానిని కామెడీ పీస్‌గా మార్చారంటూ మండిపడ్డారు. మావిగన్ అంటూ నోటికొచ్చి నట్లుగా జగన్ మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి కామెడీ పీస్‌లు రాష్ట్ర రాజకీయాలలో పనికిరారన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడం వైసీపీకి మింగుడు పడటం లేదని అన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం

2లో




## కాకినాడలో

# దారుణం.

**కాకినాడ, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తండ్రి అంటే బిడ్డకు రక్షణగా ఉండాలి. కానీ, ఓ కన్నతండ్రి తన కొడుకు చేసిన చిన్న పొరపాటు చూసి కోపంతో ఊగిపోతూ చిత్రహిం సలకు గురిచేశాడు. ఆటో సీట్ కవర్ చింపాడన్న కోపంతో కన్నకొడుకు అని కూడా చూడకుండా ఇనుప చువ్వలు, అట్లకాడతో ఒళ్ళంతా వాతలు పెట్టాడు. ఈ ఘటన ప్రత్తిపాడు

2లో

## మధ్యాహ్న భోజనంపై

# విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు



**కృష్ణా జిల్లా, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు

2లో

# బీజేపీ విజయం ఖాయం: మోదీ



**తిరువనంతపురం:ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్ల మున్సిపాలిటీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే

2లో

# మాచర్ల అత్యాచార ఘటనపై

## మహిళా కమిషన్ సీరియస్..



**అమరావతి, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పల్నాడు జిల్లా మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచారం ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ అమానుష ఘటనపై ఏపీ మహిళా కమిషన్ సీరియస్

2లో

# స్నేహమంటే ఇదేరా..!

ఎదుర్కొంటుండగా, భారతదేశం చిన్న, అంతగా ప్రాచుర్యం లేని దేశాలతో కలిసి పనిచేయడం ద్వారా ఆ సంక్షోభాన్ని చాలా వరకు తప్పించుకుంది. గత నెలతో పోలిస్తే భారతదేశంలో ముడి చమురు, ఎల్‌పిజి, ఎల్ఎన్‌జిల లభ్యత గణనీయంగా మెరుగుపడిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఈ మార్పు వెనుక చిన్న ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. హోర్ముజ్ జలసంధిలో ఏర్పడిన దిగ్బంధనం వల్ల కలిగిన కొరతను తీర్చడానికి భారతదేశం తన ముడి చమురు, గ్యాస్ వనరులను వైవిధ్యపరిచిందని అధికారులు తెలిపారు. ప్రజలు, నిత్యావసర రంగాలపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు ఎల్పీజీ, ఎల్ఎన్జీ సరఫరాకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. “ఇంధన లభ్యత ఖచ్చితంగా మెరుగుపడింది, నెల రోజుల క్రితంతో పోలిస్తే ఇప్పుడు మనం చాలా మెరుగైన స్థితిలో ఉన్నాము” అని పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ అన్నారు. భారతదేశం ప్రతిరోజూ 5.5 -- 5.6 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. యుద్ధానికి ముందు, ఇందులో 40-45 శాతం హోర్ముజ్ జలసంధి ద్వారా వచ్చేది. ఎల్‌పిజి విషయానికొస్తే, భారతదేశం తన 31 మిలియన్ టన్నుల వార్షిక అవసరంలో సుమారు 60 శాతాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. ఇందులో 90 శాతం గ్యాస్ ఈ మార్గం నుంచే వస్తుంది. సహజ వాయువు వినియోగం రోజుకు 191 మిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా, అందులో 51 శాతం దిగుమతి కాగా, సుమారు 60 శాతం మధ్యప్రాచ్య దేశాల నుండి వస్తుంది. ఎల్‌పిజి కోసం భారత్, అమెరికా, రష్యా, కెనడా, నార్వే, అలాగే నైజీరియా , అల్జీరియా , గనా , కాంగో , అంగోలా వంటి పశ్చిమ ఆఫ్రికా దేశాలతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ దేశాల్లో చాలావాటి నుంచి సరఫరాలు కూడా భారత్‌కు రావడం ప్రారంభమయ్యాయని పెట్రోలియం మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఎల్ఎన్‌జి కోసం కామెరూన్ , ఈక్వటోరియల్ గినియా, మొజాంబిక్ వంటి దేశాలతో సంప్రదింపులు జరిపారు .

ఇదిలావుంటే, సౌదీ అరేబియా -- యూఏఈ తమ సరఫరాలలో కొంత భాగాన్ని హోర్ముజ్ జలసంధిని దాటవేసే పైప్‌లైన్‌ల ద్వారా పంపుతున్నాయి. అవి సౌదీ అరేబియా తూర్పు-పశ్చిమ (యాన్బు) పైప్‌లైన్ , యూఏఈ కి చెందిన హబ్షాన్-ఫుజైరా పైప్‌లైన్. సముద్ర మార్గాలలో దిగ్బంధనాలు ఉన్నప్పటికీ, ఈ సరఫరాలు కొంత ఉపశమనాన్ని కలిగించింది. ఆ ప్రాంతం నుండి భారతదేశం కొన్ని సరఫరాలను స్వీకరించడం కొనసాగించడానికి వీలు కల్పించాయి.

అమెరికాతో ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో, డిసెంబర్ 2025, జనవరి-ఫిబ్రవరి 2026లో రష్యా నుండి భారతదేశ దిగుమతులు మందగించాయి. రష్యా చమురు కొనుగోలుకు అమెరికా భారతదేశానికి 30 రోజుల మినహాయింపు ఇవ్వడంతో, మధ్యప్రాచ్యంలోని యుద్ధం దిగుమతులను తిరిగి పుంజుకునేలా చేసింది. దీనివల్ల, అప్పటికే సముద్రంలో ఉన్న ఓడల నుండి, అంటే రష్యా నుండి బయలుదేరిన ఓడల నుండి కూడా భారతదేశం చమురును కొనుగోలు చేయడానికి వీలు కలిగింది. ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో రష్యా నుండి భారతదేశ ముడి చమురు కొనుగోళ్లు 90 శాతం పెరిగాయి. అయితే పశ్చిమ ఆసియా నుండి ఇంధన సరఫరాలో అంతరాయాల కారణంగా మొత్తం దిగుమతులు సుమారు 15 శాతం తగ్గాయి.

# ట్రంప్ నియంత్రణలో మోదీ,

శక్తి ప్రభావితం చేస్తోందని, అది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలపై దాడి చేస్తోందని పరోక్షంగా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి మోదీ ఏ రాష్ట్రానికి వెళ్లిగా మతం, ఆలయాలు గురించి మాట్లాడతారని, కేరళ అంశాల విషయానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పరని శబరిమల బంగారం కేసును ప్రస్తావిస్తూ అన్నారు. ఎల్‌డీఎఫ్‌కు హెల్ప్ చేయాలని ఆయన అనుకోవడమే అందుకు కారణమని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతున్నందున తనపై చాలా కేసులు పెట్టారని, ఇంటరాగేట్ చేశారని, అయినా కూడా తాను వెనుదీయలేదని చెప్పారు. మోదీ ప్రతిరోజూ తనపై విమర్శల దాడి చేస్తారని, కానీ కేరళ సీఎం గురించి కానీ, ఆయన కుటుంబం గురించి కానీ ఒక్క మాట మాట్లాడరని అన్నారు. జాతీయ అంశాలపై మోదీని ఎల్డీఎఫ్ ఎప్పుడూ సవాలు చేయకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. ఏప్రిల్ 9న కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే మా బాధ్యత

### బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల, ఏప్రిల్ 4 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమం, గుడ్ ఫ్రైడే సెలవు కారణంగా ఈసారి శనివారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని 'నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' (పి-4) కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పింఛన్లు, రేషన్ కార్డులు, మౌలిక సదుపాయాలు, వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించగా, వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలిపారు.

# మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు: మంత్రి కొల్లు రవీంద్ర

చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూరిఫైడ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

విద్యార్థుల సంఖ్య పెరిగింది: ఎమ్మెల్యే విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

# బీజేపీ విజయం ఖాయం: మోదీ

తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో కూడా నిజం లేదని స్పష్టం చేశారు.

ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు మోదీ గ్యారెంటీ..ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. సబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మాచర్ల అత్యాచార ఘటనపై మహిళా కమిషన్ సీరియస్..

అయ్యింది. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత మహిళను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు బాధితురాలిని కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్, ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని పోలీసు అధికారులను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆదేశించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని కామాంధులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆడవారి జోలికొస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు. బాధితురాలికి అన్ని విధాలా సహాయం అందించాలని సూచించారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో బాధిత మహిళ చికిత్స పొందుతున్నారు.

కాగా, ఏప్రిల్ 2న సాయంత్రం 4గంటల ప్రాంతంలో పల్నాడు జిల్లా మాచర్లలో నివాసం ఉంటున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఇంటికి వెళ్లాడు నిందితుడు. మంచి నీళ్ల నెపంతో తలుపు తప్పి అనంతరం బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించాడు. సదరు మహిళ నోట్లో బట్టలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను కత్తితో గాయపరిచి మర్మాంగాలపైనా రాడ్డుతో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో బాధితురాలు ఆస్పత్రిలో చేరింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

# కాకినాడలో దారుణం.

మండలంలో జరిగింది. ప్రతిపాడు మండలం వామ్మంగి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వృత్తిరిత్యా ఆటో డ్రైవర్. ఆయనకు ఏడేళ్ల కొడుకు ఉన్నాడు. ఆ బాలుడు ఆడుకుంటూ తెలియక ఆటో సీటు కవర్‌ను చింపేశాడు. దీన్ని చూసి కోపంతో ఊగిపోయిన తండ్రి.. విచక్షణ కోల్పోయి చిన్న పిల్లాడని చూడకుండా ఇంట్లో ఉన్న అట్లకాడ, ఇనుప చువ్వను వేడి చేసి బాలుడి ముఖం, కాళ్లు, చేతులు, శరీర భాగాలపై వాతలు పెట్టాడు.బాలుడి కేకలు విన్న కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని తండ్రి బారి నుంచి రక్షించి వెంటనే ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి పరిస్థితి చూసి అంతా కన్నీరు పెట్టుకున్నారు. చిన్న కారణంతో కన్న కొడుకును ఇంత దారుణంగా చిత్ర హింసలకు గురిచేసిన సైకో తండ్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్న్?న్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# జగన్ మావిగన్ వ్యాఖ్యలపై ఎంపీ శివనాథ్ రియాక్షన్

పొందే సమయంలో తాను పార్లమెంట్‌లో సభ్యుడుగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నట్లు ఎంపీ తెలిపారు. అమరావతి శాశ్వత రాజధాని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్, వైసీపీ కామెడీ పీస్‌లు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని దేశంలో అన్ని పార్టీల నాయకులు కొనియాడుతున్నారని తెలిపారు. వైసీపీ వంటి పార్టీ త్వరలో రాష్ట్రంలో కనుమరుగవడం ఖాయమని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

# 75 తాళ్లూరులో పీఎం శ్రీ హైస్కూల్లో ముగిసిన బూట్ క్యాంప్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెద్దకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అటల్ ల్యాబ్ లో 3 రోజుల పాటు జరిగిన బూట్ క్యాంప్ శనివారంతో ముగిసింది. ఈ బూట్ క్యాంప్ లో భాగంగా పిక్టో బాక్స్,స్టాఫ్ వేర్,ఏఎల్ఎం ఎల్ టాయ్స్ పేపర్ టానిక్స్, ఆటోమేటిక్ వాటర్ ట్యాప్,కాన్వ సాఫ్ట్ వేర్, పెడల్ బోట్,టచ్ బేస్ లెడ్, రిసిన్ ఆర్ట్,హైఫైవ్ యాక్టివిటీ మొదలైన ప్రాజెక్టులను 7,8,9 తరగతుల విద్యార్థులు తయారు చేసారు. అటల్ మెంటర్స్ సుజిత,శశి కుమార్ లు దీనికి సంబంధించిన శిక్షణను విద్యార్థులకు ఇచ్చారు.బూట్ క్యాంప్ మూడో రోజులలో తయారు చేసిన ప్రాజెక్టులను అన్ని తరగతుల విద్యార్థులు చూసే విధంగా శనివారం ప్రదర్శించారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని బూట్ క్యాంప్ ను సందర్శించిన పెద్దకూరపాడు ఎంఈఓ టి. సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సైన్స్ పరికరాలు,ప్రయోగాలు, భావనల గురించి ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు సృజనాత్మకతతో మేధోశక్తిని పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని దీనిలో పాల్గొన్న పెదకూరపాడు హైస్కూల్ హెచ్.ఎం రమణ అన్నారు.విద్యార్థులు సైన్స్ ద్వారా ప్రయోగాలు చేస్తూ వాటిని నిత్యజీవితంలో ఆలోచనాత్మకంగా అన్వయం చేసుకొంటూ ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అనంతరం బూట్ క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎ ఎ.శ్రీనివాస రెడ్డి అటల్ ల్యాబ్ ఇన్చార్జి జి. అరుణ, అటల్ మెంటర్స్,సైన్సు,మ్యాథ్స్ ఉపాధ్యాయులు,ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే సస్పెండ్: చంద్రబాబు ?

**ఏప్రిల్ 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు ఇచ్చిన వివరణను అధిష్టానం పరిశీలించిన నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు చేశారు. వివరణపై చర్చ సందర్భంగా కొందరు నేతల ప్రవర్తనను ఉద్దేశించి, 'గీత దాటి ప్రవర్తించే వారిని ఇక భరించేది లేదు' అని చంద్రబాబు తేల్చిచెప్పారు. ఇకపై పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సస్పెండ్ చేయడమేనని ఆయన స్పష్టం చేశారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# రన్ ఫర్ జీసస్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన..

## మున్సిపల్ చైర్మన్ రత్నమాల ఆనంద్ కుమార్..

## విజయవంతంగా ముగిసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం...










**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇస్టర్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరులు నిర్వహించిన రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ఎవరైనా నీకు అపకారం చేసిన వారిని క్షమించండి,సేవ , ప్రేమ కలిగి అందరితో కలిసి మెలిసి జీవించాలని అన్నారు. క్రైస్తవుడు అంటే ప్రేమ జాలి దయ ఉన్న వ్యక్తులు. మనకోసం మన పాపాల కోసం ప్రభువైన ఏసుక్రీస్తు మరణించి తిరిగి లేచాడు. ప్రతి ఒక్కరం కలిసి సోదరభావంతో ముందుకు సాగాలి అని ప్రభువైన ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి అని ఈ సందర్భంగా చైర్మన్ రత్నమాల ఆనందకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమం ఇంత భారీ ఎత్తున చేయడం విశేష మైన జనం రావడం చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొనడం అది కూడా శాంతియుతంగా ర్యాలీ చేపట్టడం అభినందనీయకమని. ప్రధాన చౌరస్తా గుండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించడం పట్టణ అభివృద్ధి కొరకు పట్టణ నాయకుల కొరకు దేశం కొరకు రాష్ట్రం కొరకు ప్రత్యేకంగా ప్రార్ధన చేయడం ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించడం సంతోషకరమని రన్ ఫర్ జీసస్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెకర్ రమాకాంత్ రెడ్డి నియోజకవర్గంలోని పాస్టర్ సంఘస్తులు యువకులు మహిళలు చిన్నారులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొని వన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజధానిగా అమరావతి ఉండటం హర్షనీయం గంగారావు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి ఉండటం ఐదు కోట్ల ఆంధ్రుల కలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు శనివారం అన్నారు . కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రానికి రాజధాని తీసుకురావడంలో చంద్రన్న , పవన్నన్నా, లోకేష్ అన్న ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. అన్ని పార్టీలకు రాజధాని ఆమోదంగా ఉండటం హర్షనీయమన్నారు. మరోసారి ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టాలని గంగారావు తెలిపారు .

## గుంటూరు: రాజధాని ప్రకటనపై సంబరాలు చేసుకున్న నాయకులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్....గుంటూరు జిల్లా....** ఆంధ్రప్రదేశ్ కు అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించి, పార్లమెంటులో చట్టబద్ధత కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీ నిర్వహించారు. ...




## నాయకుడు శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల:** మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి రిపోర్టర్, ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావును శనివారం పరామర్శించారు.వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసరావు కాలికి తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శ్రీనివాసరావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే,ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న జూలకంటి, శ్రీనివాసరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.బాధితునికి అవసరమైన వైద్య సహాయం విషయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాచర్ల పట్టణ జర్నలిస్టులు మరియు ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.పాత్రికేయుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

## వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**బాపట్ల జిల్లా ఏప్రిల్ 4 (క్రైమ్ కౌంటర్) :** స్టువర్ట్‌పురం గ్రామంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రామంలోని ఐదవ గ్యాంగ్ వెనుక చివర చెరువులో ఒక వ్యక్తి మృతదేహం నీటిలో తేలుతున్నట్లు సమాచారం అందడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ వీఆర్వో మొగిలి విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో సమాచారం అందడంతో ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం చెరువులో తేలుతూ కనిపించింది.మృతుడు వైలెట్ రంగు టీషర్ట్, గ్రీన్ కలర్ షార్ట్ ధరించి ఉండగా, గల్లలుంగి కూడా ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం గురించి ఎవరికైనా వివరాలు తెలిసి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు.ఫోన్ నెంబర్: 94409 00869 మృతుని గుర్తింపు కోసం పోలీసులు ప్రజల సహకారం కోరుతున్నారు.

## వేటపాలెంలో హోరిజోన్ పబ్లిక్ స్కూల్ తొలి వార్షికోత్సవం ఘనంగా




**వేటపాలెం, ఏప్రిల్ 4 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం గ్రామంలో హోరిజోన్ పబ్లిక్ స్కూల్ తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అది వారి భవిష్యత్తును సక్రమ దిశలో నడిపిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించిన విద్యార్థులే ఆదర్శవంతులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, వివిధ పోటీలలోనూ రాణించాలని సూచించారు.చదువు అనేది ఎవరూ దొంగిలించలేని సంపద అని, దానికి వయస్సుతో సంబంధం లేదని, పేదరికం ఉన్నప్పటికీ విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరిన ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై శ్రద్ధ వహించి ప్రోత్సహించాలని సూచించారు. గురు–శిష్యుల మధ్య మంచి అనుబంధం ఉంటేనే ఉత్తమ విద్య సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పొగడదండ రవి కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని పనులు.. వారంతా చరిత్రలో భాగస్వాములే: సీఎం చంద్రబాబు




**అమరావతి, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతి నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టార్గెట్‌లు నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. ఈ అవకాశం అందరికీ దక్కదు: సీఎం చంద్రబాబురాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

# స్పీకర్. డిప్యూటీ స్పీకర్ పదవులు నుండి తొలగించి అరెస్టు చేయాలి..

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి.



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు క్రోసూరు... అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మరిడితల్లి ఉత్సవములో డప్పు కొడుతున్న షెడ్యూల్డ్ కులమునకు చెందిన నాగులపల్లి రామదాసు 60 సంవత్సరాలు పైబడిన డప్పు కళాకారుడిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెంప చెల్లుమనిపించి అసభ్యంగా మాట్లాడిన స్పీకర్ను పదవి నుండి తొలగించి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనార్బల్ చైర్మన్ గార్లపాటి దాసు. పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గశీ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు డిమాండ్ చేసినారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులు రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట షెడ్యూల్డ్ కులాల వారిపై దాడులు చేస్తూనే ఉన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డప్పు కొట్టి నేను పెదమాదిగిని అని అన్నారు కానీ కళాకారుడిపై చేయి చేసుకున్న స్పీకర్పై చర్య తీసుకొక పోవటం దారుణశీ అని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న సీఐ గఫూర్ ఎస్సైలు ప్రేక్షక పాత్ర వహించడం దారుణం అన్నారు పాలకులు ఐదు సంవత్సరాలు ఉంటారు తర్వాత పోతారు డిపార్ట్మెంట్ వారు 35 సంవత్సరాలు సర్వీస్ లో ఉంటారు చట్టానికి లోబడి సర్వీసు చేయాల్సింది పోయి కొంతమంది పాలకులకు పాలేరు పనిచేయటం దారుణం అన్నారు మొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అధికారం మదంతో ఆకివీడు ఎస్సీ కాలనీలో రాముడి గుడి కడతాను అని వందల మందిని తీసుకువెళ్లి మత విద్వేషాలు రెచ్చగొట్టి షెడ్యూల్డ్ కులాల వారిపై దాడి చేయించి తిరిగి వారిపైనే 58 మంది పై కేసు పెట్టించి జైలుకు పంపించటం సిగ్గుచేటు అన్నారు వెంటనే వారిపై కేసు తొలగించి వారిని విడుదల చేయాలన్నారు ఎస్సీలకు కావలసింది రాముడి గుడి కాదు లైబ్రరీలు కట్టించాలన్నారు చంద్రబాబు నాయుడు డప్పు కళాకారుడి చెప్ప చెల్లుమనిపించిన అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణము రాజుని వారి పదవుల నుండి తొలగించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసినారు.

# ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది కలే: భాను ప్రకాశ్ రెడ్డి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఓ విధంగా.. ఓడిపోయిన తర్వాత మరో విధంగా ఉండే వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. వైసీపీని ఏపీ ప్రజలు ఛీదరించుకున్నారని.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని అన్నారు. బంగారు పంటలు పండే భూములను రైతులు.. రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. అలాంటి రైతుల కళ్లల్లో కన్నీళ్లు పెట్టించి జైల్లో వేసి జగన్ రాక్షసానందం పొందారని విమర్శించారు. ఏపీని అభివృద్ధి ప్రదేశ్‌గా ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని భాను ప్రకాశ్ వెల్లడించారు. పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు 2024లో ఓటు అనే గన్ ఆయుధంతో వైసీపీని పేల్చితే.. 164 సీట్లలో పిట్టలుగా లేచిపోయారని.. కేవలం 11 సీట్లు మాత్రం వచ్చాయని అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు11 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పుకొచ్చారు.

జగన్ చేష్టలను ఏపీ ప్రజలు ఛీదరించుకుంటున్నారని భానుప్రకాశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతి అని తేల్చిచెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. చూసేది లేదన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది ఒక కల మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కామెడీ యాక్టర్‌గా మిగిలిపోయారని.. ఆ వీడియోలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ సీఎం అపరిచితుడిగా మారిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వెళుతోందన్నారు.

2019లో వైసీపీ ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిందని భాను ప్రకాశ్ విరుచుకుపడ్డారు. జగన్, వైసీపీకి ఏపీ ప్రజలు విడాకులు ఇచ్చారన్నారు. అమరావతి రైతుల శాపం జగన్‌కు తగిలిందన్నారు. ఏపీలో వైసీపీ ఫ్యాన్ తిరగదని.. కామెడీలతో జగన్ శేష జీవితం పూర్తవుతుందని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డికి చేతనైతే జగన్ చేతిలో భగవద్గీత పెట్టాలని సవాల్ విసిరారు. ఇంట్లో దేవాలయాల సెట్లు వేసుకుని.. కనీసం తీర్థం కూడా తీసుకోరంటూ జగన్‌పై భాను ప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# నేటి తో ముగియనున్న పాలీసెట్ 2026 దరఖాస్తు గడువు ?

ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఏపీ పాలీసెట్ 2026 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 4వ తేదీతో ముగియనుంది. పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత పొందినవారు అర్హులు. ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.400, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.100 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. మే 25న రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష నిర్వహించనున్నారు. ఈ ర్యాంకుల ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా కోర్సుల్లో సీట్లు భర్తీ చేస్తారు.


# ఈస్టర్ సందర్భంగా దైవ సేవకులకు వస్త్రాల పంపిణీ




బాపట్ల, ఏప్రిల్ 4 (క్రైమ్ కౌంటర్): ఈస్టర్ పండుగను పురస్కరించుకుని బాపట్ల జిల్లాలో దైవ సేవకులకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జంగం ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాస్టర్లకు ప్యాంటు-షర్టు అందజేశారు. ఈ సందర్భంగా జంగం ప్రవీణ్ మాట్లాడుతూ, ఈస్టర్ పండుగ సందేశం ప్రేమ, త్యాగం, సేవ అనే విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. దైవ సేవకులు సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి వారికి గౌరవ సూచకంగా ఈ వస్త్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు పాల్గొని, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పదో తరగతి ఫలితాల్లో 7 మార్కులు కలపనున్న ఎస్ఎస్సీ బోర్డు

అమరావతి, ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ పదో తరగతి విద్యార్థులకు ఏపీ ఎస్ఎస్సీ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్షల్లో సందిగ్ధ సమాధానాలపై అడిషనల్ మార్కులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. పరీక్షలు రాసిన విద్యార్థులకు తుది ఫలితాల్లో 7 మార్కులు కలపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రిన్సిపల్ వాల్యుయేషన్ సూచనలను డీఈవోలకు ఎస్ఎస్సీ బోర్డు అధికారులు పంపించారుఎస్ఎస్సీ బోర్డు ఆదేశాల మేరకు హిందీకి 2 మార్కులు, ఇంగ్లీష్‌కు 5 మార్కులను వాల్యుయేషన్ చేసే ఉపాధ్యాయులు కలపనున్నారు. మొత్తం 3 ప్రశ్నల్లో అస్పష్టత కారణంగా ఆయా ప్రశ్నలకు సమాధానాలు రాసిన విద్యార్థులకు ఈ మార్కులు ఇవ్వనున్నారు. ప్రశ్నాపత్రంలో కొన్ని ప్రశ్నల్లో పొరపాట్లు/ అస్పష్టత ఉన్నట్లు బోర్డు అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో విద్యార్థులకు నష్టం జరగకుండా గ్రేస్ మార్కులు ఇవ్వాలని ఎస్ఎస్సీ బోర్డు నిర్ణయం తీసుకుంది.




# రక్షణ కల్పించాలని మహిళా ఆవేదన



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : హైదరాబాదుకు చెందిన లావణ్య ఆమె అనుచరులు నుండి రక్షణ కల్పించాలని అమరావతి మండల జూపూడి గ్రామానికి చెందిన దళిత కులానికి చెందిన అనూష శనివారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తాను గుంటూరు జిజిహెచ్ లో వర్క్ చేస్తున్నానని తన భర్త హైదరాబాదులో గతంలో జాబ్ చేస్తూ ఉండేవాడని ఆ సమయంలో లావణ్య అనే మహిళతో తన భర్తకు అక్రమం సంబంధం ఏర్పడిందని ఆమె తన భర్త పై కేసులు కూడా పెట్టిందని, నా భర్త వాయిదాలు కూడా తిరుగుతున్నాడని, అయినా కూడా లావణ్య ఆమె అనుచరులు తెలంగాణ హైదరాబాదులో నివాసం ఉంటున్న తనకు సంబంధించిన వాళ్ళతో వాట్సాప్ లో ఇన్స్టాగ్రామ్ లో తన వ్యక్తిగత గోప్యత గురించి అసభ్యకరంగా పోస్టులు పెడుతూ నా పరువు తీస్తుందని మీడియాకు తెలిపారు. లావణ్య అనుచరులు శ్రావణ్, భాష, శ్రీనివాస్, ప్రసాద్, రజిత నిహారిక చంద్రకళ అనే కొందరు 10 లక్షలు ఇవ్వకపోతే చంపుతామని బెదిరిస్తున్నారని తెలిపారు. అసభ్య పదజాలంతో కొత్త కొత్త సిమ్ములు నుండి ఫోన్ కు బూతులతో మెసేజ్లు, వాయిస్ మెసేజ్ లు పెడుతున్నారని, నీ భర్త బాలు నువ్వు ఎక్కడున్నా చంపుతామని అంటున్నారని కులం పేరుతో దూషిస్తున్నారని బాధను వ్యక్తపరిచారు. ఈ విషయంపై అమరావతి పోలీసులకు చెప్పిన ఫలితం దక్కలేదని అన్నారు. ప్రభుత్వం నుండి రక్షణ కల్పించవలసిందిగా అనూష కోరారు.

# దీపాలు వెలిగించిన ఏటుకూరి బ్రహ్మయ్య





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాజధానికి పట్టిన గ్రహణం వీడిందని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య శనివారం అన్నారు . ఈ సందర్భంగా నిన్న రాత్రి ఏడు గంటలకి మండలంలో బ్రహ్మయ్య పిలుపుమేరకు ప్రజలు ఆనందంతో రాజధాని మద్దతుగా తమ సొంత ఇండ్లలో దీపాలు వెలిగించారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని, పార్లమెంట్లో సహకరించిన పార్టీలకు నేతలకు భారత దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమ పెళ్లి చేసుకుందని కూతురిని చంపిన తండ్రి?

ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్): పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో దారుణంమాచర్లలో గతనెల 18న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన చౌడేశ్వరి(22) చౌడేశ్వరికి డబ్బున్న ఉపాధ్యాయుడితో నిశ్చితార్థం నిశ్చయించిన తండ్రి చంద్రశ్రీనుతండ్రి తెచ్చిన సంబంధం కాదని, ఇంటి పక్కన ప్రేమించిన నాగరాజు అనే యువకుడితో వెళ్ళిపోయిన చౌడేశ్వరిఅయితే తన కూతురు ఇంటిలో ఉన్న బంగారు ఆభరణాలు, డబ్బులు తీసుకొని వెళ్లిపోయిందని కేసు పెట్టిన చంద్రశ్రీనుఈ క్రమంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన చౌడేశ్వరిని 5 రోజుల ఒప్పందంపై ఇంటికి తీసుకెళ్లి, నిద్రించే సమయంలో ముఖంపై దిండును అదిమిపెట్టి చంపేసిన తండ్రిఅనంతరం ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరణపోస్ట్ మార్టం రిపోర్ట్ ఆధారంగా విచారించడంతో అసలు నిజాలు ఒప్పుకున్న తండ్రి చంద్రశ్రీనుఆస్తిపరుడికి ఇచ్చి పెళ్లి ఘనంగా చేయాలనుకున్నా.. కానీ నా మాట వినకుండా వేరే అబ్బాయితో వెళ్ళి నా పరువు తీసింది, అందుకే చంపాను అని నిజం ఒప్పుకున్న తండ్రి చంద్రశ్రీనుచంద్రశ్రీనును అరెస్ట్ చేసిన పోలీసులు

# క్రైం కౌంటర్ ప్రకాశం

ఆదివారం 05 ఏప్రిల్ 2026








**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...**ఈరోజు మన భారతీయ జనతా పార్టీ మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణ మన మైనార్టీ ఉపాధ్యక్షురాలు షేక్ షబానా , ఆధ్వర్యంలో రోజు మన రాయవరం మెడికల్ కాలేజ్ దగ్గర జరిగిన ప్రైవేట్ బస్సు టిప్పర్ లారీ ఫైర్ ప్రమాదం లో మన మార్కాపురం పట్టణ...సీఐ . పి. సుబ్బారావు ఎనిమిది మంది ప్రాణాలు కాపాడినారు అందుకని చిరు సత్కారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలూరి రామచంద్ర రెడ్డి రాష్ట్ర మీడియా ప్రతినిధి, మైనార్టీ ఉపాధ్యక్షురాలు షేక్ షబానా , జిల్లా సెక్రెటరీ మద్దెల లక్ష్మి , పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ళ సతీష్ కుమార్ మరియు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు....

## టీటీడీ చైర్మన్ ను తొలగించాలి !



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాలని కందుకూరు వైకాపాశ్రేణులు శనివారం శ్రీ స్కందపురి జనార్ధన స్వామి వారి దేవాలయం వెలుపల నిరసనను తెలియజేశారు. వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనాథ్ పాదయాత్రకు సంఘీభావం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి, కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి**, కావలిలో కూటమి అభ్యర్ధుల విజయం కోసం జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కావలి ఎమ్మెల్యే అభ్యర్ధి కావ్య క్రిష్ణారెడ్డి భారీ మెజారిటీతో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని కోరుకుంటూ జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్ ప్రత్యేక మొక్కు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముసునూరుఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కూటమి అభ్యర్ధుల విజయాన్ని కాంక్షిస్తూ కాలినడకన తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని శ్రీనాథ్ నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి పాల్గొని పాదయాత్రను ప్రారంభించి శ్రీనాథ్‌కు సంఘీభావం ప్రకటించారు. శ్రీనాథ్ సంకల్పం విజయవంతం కావాలని, సురక్షితంగా తిరుమల చేరుకుని మొక్కులు చెల్లించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనాథ్‌కు మద్దతు తెలిపారు.

## ఆర్టీసీ గ్యారేజ్ సిబ్బందికి వోల్టాస్ వాటర్ కూలర్ అందజేత



**క్రైం కౌంటర్ ప్రతినిధి.టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**పట్టణంలోని 1973?74. ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు కందుకూరు ఏపీఎస్ఆర్టీసీ గ్యారేజ్ సిబ్బంది కొరకు వోల్టాస్ వాటర్ కూలర్ ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్యారేజ్ సిబ్బంది దాహార్తి తీర్చుటకు పెద్ద మనసుతో వాటర్ కూలర్ అందజేసిన వితరణ శీలర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో షేక్ సందాని, ఎం. ఉమామహేశ్వరరావు, ఉమా, సుబ్రహ్మణ్యం, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**క్రైస్తవుల అత్యంత పవిత్ర పునరునత్థా ఆదివారం ఈస్టర్ శుభాకాంక్షలను వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా.మధుసూదన్ యాదవ్ తెలిపారు. ప్రపంచ మానవాళి పాప విమోచన కోసం ఏసుక్రీస్తు మరణంపై సాధించిన విజయానికి నిత్య జీవనానికి నిదర్శనముగా ఈస్టర్ ను అత్యంత భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభువైన ఏసుక్రీస్తు చూపిన ప్రేమ,దయ,కరుణ అందరి కుటుంబాలపై ప్రసరించాలని ఏసుక్రీస్తు పునరుత్థాన ఈస్టర్ పండుగను సుఖ,సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. 40 రోజుల ఉపవాసం, పశ్చాత్తాపంతో కూడిన ప్రార్ధనలు అనంతరం జరుపుకొనే ఈస్టర్ చర్చిలలో జరుగు ప్రత్యేక ప్రార్ధనలో గడపాలని కోరారు.

## ఆ రోడ్డున వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే!



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణ నడిబొడ్డులో ఉన్న మునిసిపల్ పార్క్ ప్రక్క దారి మలమూత్ర విసర్జనకు వనరుగా మారింది. దీంతో ఆ రోడ్డు పై పయనించాలంటే ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన మున్సిపల్ పార్కుకు వచ్చే సందర్శకులు సైతం ఈ దుర్గంధాన్ని భరించలేక ఇబ్బంది పడుతున్నారు. ఆకతాయిలు మరీ రోడ్డు మీదే మూత్ర విసర్జన చేయటం వల్ల ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండి పోయింది. ఇప్పటికైనా కందుకూరు మున్సిపల్ అధికారులు ఈ రోడ్డు ను శుభ్రపరిచి, మూత్ర విసర్జన శాలలను పట్టణంలో అవసరమైన చోట ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ నూతన బాయ్స్ హాస్టల్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**పట్టణ పరిధిలోని పామూరు రోడ్ లో బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి కాలేజ్ బాయ్స్ న్యూ హాస్టల్ క్యాంపస్ (అద్విత్ క్యాంపస్) ను శనివారం వైభవంగా ప్రారంభించారు. ముందుగా నూతన్ క్యాంపస్ లో వేద పండితుల మంత్రోచ్చారణ తో విద్యాసంస్థల యాజమాన్య సిబ్బంది భక్తి శ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలు, గణపతి హోమం నిర్వహించారు. ఉపాధ్యాయ సిబ్బంది ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. విద్యార్థులకి రక్షణగా చుట్టూ ప్రహరీ గోడ,ప్రకృతి అందాలను తలపిస్తూ కొబ్బరి చెట్లు, విశాలమైన ఆట మైదానం తో క్యాంపస్ చూపరులను అక్కట్టుకుంది. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## వీధిలైట్లు కు మరమ్మత్తులు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలంలోని మాచవరం లో వీధిలైట్లు మరమ్మత్తులను చేపట్టారు. గ్రామపంచాయతీ నం ప్రధాన రహదారి బస్టాండ్ సెంటర్ న బద్దెపూడి రోడ్డు వరకు వీధిలైట్లు మరమ్మత్తులు చేశారు. రాత్రివేళ ప్రజలకు ఇబ్బంది లేకుండా వీధిలైట్లు ను ఏర్పాటు చేశామని గ్రామ అభివృద్ధి అధికారి ఎన్ సుధాకరరావు తెలియ జేశారు.

## కుక్కలలో చర్మ వ్యాధి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పలు గ్రామాలలో కుక్కలు చర్మ సంబంధ వ్యాధులతోబాధపడుతున్నాయనీ వలేటివారిపాలెం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులుఅన్నారు. శరీరమంతా మచ్చలు, దురదతో విలవిల్లాడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి ఒకదాని నుంచి మరొకదానికి వ్యాపిస్తుండటంతో పాటు, వ్యాధిగ్రస్త కుక్కలు జనసంచారం ఉన్న ప్రాంతాలలో తిరుగుతుండటంతో మనుషులకు సోకే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరిశీచారు. మాంసం దుకాణాల వద్ద కోడి వ్యర్థాలను తినడం వల్ల ఈ వ్యాధి వస్తుందని, కోళ్ల పెంపకంలో వినియోగిశీచే యాంటీబయాటిక్స్, మందుల అవశేషాలు పేగుల్లో నిల్వ ఉండటమే దీనికి కారణమని ఆయనతెలిపారు. గాలి ద్వారా వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులు వీధి కుక్కల విషయంలో జాగ్రత్తలను తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.



# గడ్డం నవీన్ కు పరామర్శమాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

**క్రైం కౌంటర్ ప్రతినిధిఉలవపాడు,** మండలం లోని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నవీన్ కు కిడ్నీలో రాళ్లు ఏర్పడడంతో ఒంగోలులోని వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నవీన్ ను కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఒంగోలులోని 60 అడుగుల రోడ్డులో గల నవీన్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆపరేషన్ జరిగిన విధానం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సూచించిన సలహాలను పాటించి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆయనకు తెలియజేశారు. ఆయన వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో – ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

# భవిత విద్యార్థులకు మెరుగైన శిక్షణ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పట్టణంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, ఐఈ కోఆర్డినేటర్ ప్రసాదరావులు స్థానిక ఎంఈఓలు ఎం నాగకుమార శర్మ, కె సుబ్బారెడ్డిలతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపిసీ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. చిన్ననాటి నుంచే భవితా కేంద్రంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో వారు చురుకుగా పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. పిల్లల అవసరాలను బట్టి వారికి ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ, ఉపకరణాలకు సిఫార్సు చేయాలని సూచించారు. తొలుత బండపాలెంలో ఐఈఆర్పీ కూనం ఉదయ లక్ష్మీ నిర్వహిస్తున్న హోంబేస్డ్ విద్యను వారు పరిశీలించారు. చిన్నారితో వారు ముచ్చటించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పిల్లలతో కూర్చొని విద్యనభ్యసించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. భవిత కేంద్రం పనితీరు, రికార్డుల నిర్వహణపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తపాలెం పాఠశాలను సందర్శించి, అక్కడ శిధిలావస్థలో ఉన్న స్కూల్ భవనాలను పరిశీలించారు. అనంతరం భవిత, ఆటిజం కేంద్రాల భవన నిర్మాణాలకు స్థలాలను వారు పరిశీలించారు. అలాగే బాలుర హైస్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న వివిధ క్రీడా కోర్టుల నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. మద్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ఎస్ఓ స్వాతి, కుకింగ్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్రశిక్షా ఇంజనీరింగ్ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహ మూర్తి, దివి కోటేశ్వరరావు, సరోజినీ, ఉపాధ్యాయులు చిత్తారు వెంకటేశ్వర్లు, కొండప నాయుడు, సీఆర్ఎంటీ ఎం.వి. రమణారెడ్డి, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ స్వామి ఆదాయము రూ 8,47,056



**క్రైం కౌంటర్ ప్రతినిధి వలేటివారిపాలెం పోకూరి మాల్యాద్రి** మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కు సంబంధించిన భక్తుల నుంచి కానుకల రూపంలో వచ్చాయని ఆలయ డిసి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. రూ 8,470,56 కు ఆలయానికి ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు.

# సైబర్ సెక్యూరిటీ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యలో తిరుగులేని ప్రకాశం... జేఎన్‌టీయూ నుంచి రెండు గోల్డ్ మెడల్స్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్) విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ నిర్వహించిన 12వ కాన్వొకేషన్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ కాకినాడ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.





ఈ కాన్వొకేషన్‌లో కళాశాలకు చెందిన షేక్ కరిష్మా -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు కొర్రపాటి అపర్ణ -- సైబర్ సెక్యూరిటీ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారి చేతుల మీదుగా, యూనివర్సిటీ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ గౌరవాన్ని అందుకోవడం కళాశాలకు విశేష గౌరవంగా నిలిచింది.
ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, "విద్యార్థుల అచంచల కృషి, పట్టుదలతో పాటు కళాశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన బోధన విధానాలు, పరిశోధన ప్రోత్సాహం, నిరంతర నాణ్యతాభివృద్ధి చర్యల సమ్మిళిత ఫలితమే ఈ విజయాలు" అని పేర్కొన్నారు.
అలాగే ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్ డా. షేక్ సురియా షిహబ్ తమ పరిశోధన వ్యాసాన్ని ప్రఖ్యాత టాంజ్ స్కోపస్ జర్నల్‌లో ప్రచురించడం కళాశాలలో పెరుగుతున్న అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు.
"ఫ్యాకల్టీ అప్‌గ్రేడేషన్, నూతన బోధన విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ నాణ్యతా దృక్పథం, విద్యార్థుల కఠిన శ్రమ కలిసి ఈ బంగారు పతకాల విజయానికి దోహదపడ్డాయి" అని ఆయన స్పష్టం చేశారు.
అంతేకాక, డా. విజయ శ్రీనివాస్ ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను, అలాగే వారి విజయానికి తోడ్పడిన అధ్యాపకులను అభినందిస్తూ, "ఇది మా విద్యార్థుల ప్రతిభకు మాత్రమే కాకుండా మా ఫ్యాకల్టీ నిబద్ధతకు కూడా ప్రతీక" అని పేర్కొన్నారు.
కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయాలు మా సంస్థకు గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించేందుకు విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తాము" అని తెలిపారు.
విద్యార్థుల ఈ విశిష్ట విజయంపై కళాశాల మేనేజ్‌మెంట్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అభివృద్ధిని అడ్డుకోవాలన్న దుర్బుద్ధితో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్రలకు అంతులేకుండా పోతోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై వైసిపి నీచ రాజకీయాలు చేస్తోందంటూ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. సుమారు 288 కోట్లతో అభివృద్ధి చేసిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో ఆధునిక మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1250 చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా, ప్రతి ఏడాది 41 వేల టన్నుల చేపలు దిగుబడి చేసేలా సౌకర్యాలు కల్పించడంతో 25 వేల మత్స్యకార కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా జువ్వలదిన్నె వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అలాగే దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను పెంచేందుకు 45 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేస్తుండగా, వెయ్యి మందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానాన్ని అర్థం చేసుకోలేని జగన్మోహన్ రెడ్డి, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో నీచంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటానమస్ షిప్ బిల్డింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతుంటే లేనిపోని ఆరోపణలు చేయటం తగదన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదని, ఒక్క పోర్టును కూడా వినియోగంలోకి తీసుకు రాలేదని నాగేశ్వరరావు విమర్శించారు. రాష్ట్రానికి వచ్చిన అనేక పరిశ్రమల్ని, పెట్టుబడులను అడ్డగోలుగా తరిమేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చిందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్, ఆర్సెల్ మిట్టల్ లాంటి భారీ పెట్టుబడులను తీసుకొచ్చామన్నారు. ఏపీకి పెట్టుబడులు రావడం చూసి, కడుపు మంటతో వైసిపి నీచమైన విమర్శలతోపాటు అవాస్తవాలు ప్రచారం చేస్తోందని అన్నారు.

# కళ్యాణం కమనీయం శ్రీ కోదండ రాముని కళ్యాణం





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి**, కందుకూరు ,పట్టణంలోనే పెద్ద బజారు లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది.టీటీడీ వేదంపండితులు శ్రీమాన్ గుడివర్తి అనంత వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఉదయం మురారిశెట్టి స్వామి ఇంటి వద్ద శ్రీ సీతారాముల ఎదుర్కోల కార్యక్రమం సాంప్రదాయ బద్దంగా ఎంతో వైభవంగా నిర్వహించారు. సేవా కాలం, పారాయణ, చతుహు స్థానా అర్చన, లక్ష్మి నరసింహ హవనము, రఘు పూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గుంటూరు అగ్రహారానికి చెందిన గోగంటి అప్పలాచార్యులు వారి వ్యాఖ్యానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేలాది మంది భక్తులు స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం రథోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ రథోత్సవానికి మురారి శెట్టి వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కోశాధికారి అప్పల మధు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది.

# కలెక్టర్ విజయ సునీత, ని కలిసిన నందం..అఖిల భారత మాల సంఘాల మార్కాపురం జిల్లా అధ్యక్షులు...

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** మార్కాపురం జిల్లాకు నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన విజయ సునీత (ఐఏఎస్) ను అఖిల భారత మాల సంఘాల జేఏసీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు నందం శేఖర్ శనివారం న ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకం గా కలసి దృశ్యాలువ,పూలమాల తో ఘనంగా సన్మానించి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు.నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు తొలి మహిళ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం ఈ జిల్లాకు శుభపరిణామం అని తెలిపారు.అభివృద్ధి కి నోచుకోని పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం దశాబ్దాల కాలం నుండి అనేక పోరాటాల ఫలితంగా జిల్లా ఏర్పడిందని తెలిపారు..జిల్లా అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. నందం శేఖర్ ..ఈ కార్యక్రమంలో. చల్లగాలి విద్యాసాగర్ మూల జోర్డన్,అక్కల వెంకటేశ్వర్లు,గొట్టేముక్కుల శ్రీనివాసులు,బద్దెపూడి డేవిడ్ రాజు,బల్లాని రమణ, తదితరులు పాల్గొన్నారు..



క్రై కౌంటర్
విజయవాడ

# అమరావతి రాజధానిగా ఆమోదం పై హర్షం వ్యక్తపరచిన శోభనాద్రి చౌదరి



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** అమరావతి రాజధానిగా ఆమోదం పై హర్షం వ్యక్తపరచిన శోభనాద్రి చౌదరి తెలుగదేశం పార్టీ స్తాపించిన నాటినుండి తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన అన్న నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో సీ.ఏం.చంద్రన్న కృషితో ఆంధ్ర రాష్ట్రాన్ని అనాటి పాలకులు విభజించగా,ఆంధ్రప్రదేశ్ కు రాజధానిని నిర్మించి అభివృద్ధి చెయ్యాలని చంద్రబాబు నాయుడు నడుంబిగించి నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి నామకరణం చేసి అంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం తెలుగు ప్రజలందరూ సహకరించాలన్న పిలుపుతో అమరావతి రైతులు,చుట్టుప్రక్కల గ్రామాల రైతులు,ప్రజలు, అమరావతి రాజధాని కోసం తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చారని, రాజధాని గా అమరావతి ని ప్రకటించి ప్రభుత్వ పాలన సాగిస్తోందని,కాని గత వై.ఎస్.అర్.సీ.పీ.ప్రభుత్వం తమ స్వలాభాపేక్షతో రాజధాని అమరావతి ని అభివృద్ధి చేయకుండ మూడు రాజధానులని, ప్రజలలో కల్లోల అలజడులు సృష్టిచాలని చేసిన ప్రయత్నం ని ఆంధ్ర రాష్ట్రప్రజలు మద్దత్తివ్వకపొవుటచే,రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టేస్తున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలు ఉద్వాసన చెప్పారని,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కేంద్రంలో బి.జే.పీ. ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి రాజధాని గా చట్టభద్రత ద్వారా ఆమోదించినందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు,ఆంధ్రప్రదేశ్ రాజధాని గా ఆమోదించటానికి కృషి చేసిన బి.జే.పీ. తెలుగుదేశం,జనసేన,ఎన్.డీ.ఏ. కూటమి నాయకులకు,రాష్ట్రప్రజలకు అమరావతి రాజధాని గా ఆమోదించినందుకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని, తొందరలోనే ప్రపంచం లోనే అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతి ప్రపంచ నలుమూలల విస్తరిస్తుందని,ఎన్.డీ.ఎ.కూటమి ద్వారా నే సాధ్యామని, టీ.డీ.పీ.సీనియర్ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆశాభావాన్ని వ్యక్త పరిచారు

# తాత్కాలిక పాఠశాలను ప్రారంభించిన ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ

**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** తాత్కాలిక పాఠశాలను ప్రారంభించిన ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ ముదినేపల్లి మండలం పెదకామనపూడి పంచాయతీ(తూర్పుపాకల) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇటీవలే తుఫాన్ కారణంగా ఒక్క వృక్షం పాఠశాల భవనంపై పడగా పాఠశాల శిథిలావస్థకు చేరిందని, ఈ విషయం ఉపాధ్యాయులు మండల పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణకి తెలుపగా ఎం.పీ.పీ. వెంటనే స్పందించి పాఠశాల ని సందర్శించి,పరిశీలించి ప్రత్యాంన్యాయంగా బి.సీ.భవనం ను బాగుచేయించి, అందులో పాఠశాల విధులు కొనసాగేలా చర్యలు తీసుకొని, ఎం.పీ.పీ. మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన భవనంలో.. విద్యార్థులు ఉండడం చాలా ప్రమాదకరమని వీలైనంత త్వరగా మండల ప్రజా పరిషత్ నిధులతో నిరుపయోగంగా ఉన్న బీ.సీ. కమ్యూనిటీ హాల్లో తాత్కాలికంగా తరగతులు ప్రారంభించేలాగా కమ్యూనిటీ హాల్నీ రీ మోడలింగ్ తో సుందరంగా మండల పరిషత్ నిధులతో మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చి, హామీ మేరకు బీ.సీ. కమ్యూనిటీ హాల్ లో పనులు పూర్తిగా పూర్తవడంతో ఎం.పీ.పీ. సత్యనారాయణ ప్రారంభించరు..అలాగే ముదినేపల్లి మండలంలో మండల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని.అలాగే అన్ని గ్రామాల అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తమ దృష్టికి వచ్చిన అన్ని పనులను పరిషత్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమం లో ఎం.పీ.డీ.ఓ. వై.



రామకృష్ణ,గ్రామ మాజీ సర్పంచ్ సైడాల శ్రీనివాసరావు, ఏం.పీ.టీ.సీ. సభ్యులు పల్లి శ్రీదేవి శ్రీధర్, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు ఎస్.ఏం.సీ. చైర్మన్ పేరం శ్రావణ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ‘అమరావతి కి అండగా నిలబడిన కేంద్రానికి ధన్యవాదాలు,రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు”తెలియచేసిన అంబుల వైష్ణవి ,



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** “అమరావతి కి అండగా నిలబడిన కేంద్రానికి ధన్యవాదాలు,రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు”తెలియచేసిన అంబుల వైష్ణవి ,ఆంధ్రప్రదేశ్ కు రాజధానిని నిర్మించి అభివృద్ధి చెయ్యాలని చంద్రబాబు నాయుడు నడుంబిగించి నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి నామకరణం చేసి అంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం తెలుగు ప్రజలందరూ సహకరించాలన్న పిలుపుతో అమరావతి రైతులు,చుట్టుప్రక్కల గ్రామాల రైతులు,ప్రజలు, అమరావతి రాజధాని కోసం తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చారని, రాజధాని గా అమరావతి ని ప్రకటించి ప్రభుత్వ పాలన సాగిస్తోందని,,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కేంద్రంలో బి.జే.పీ. ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి రాజధాని గా చట్టభద్రత ద్వారా ఆమోదించినందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు,ఆంధ్రప్రదేశ్ రాజధాని గా ఆమోదించటానికి కృషి చేసిన బి.జే.పీ. తెలుగుదేశం,జనసేన,ఎన్.డీ.ఏ. కూటమి నాయకులకు,రాష్ట్రప్రజలకు అమరావతి రాజధాని గా ఆమోదించినందుకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని, తొందరలోనే ప్రపంచం లోనే అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతి ప్రపంచ నలుమూలల విస్తరిస్తుందని,ఎన్.డీ.ఎ.కూటమి ద్వారా నే సాధ్యామని,అమరావతి రాజధాని కోసం రైతులు దీక్ష చేసి, పాదయాత్ర చేసారని,రాష్ట్ర ప్రజలందరూ అమరావతి రాజధాని కావాలని కోరుకొని మద్దత్తునిచ్చారని, మనమందరం కలసి ప్రతిఒక్కరూ విధిగా ప్రభుత్వానికి 116 రూపాయలు క్యూ.అర్.కోడ్ ద్వారాందించాలని,ప్రభుత్వ సీ.అర్.డీ.ఏ.ఖాతా బ్యాంకు అకౌంట్ లో వేసైనా రాజధాని నిర్మాణం లో భాగస్వాములు కావాలని, అమరావతికి జీవం పోద్దాం అనే నినాదంతో ప్రతిఒక్కరూ ముందుకు రావాలని, ఇప్పటి వరకు అమరావతి నిర్మాణం లో భాగస్వాములు ఐనవారికి మావంతుగా కాళ్ళు కడిగి దుస్సాలువాతో సన్మానం చేస్తూ చంద్రన్న ఆశీస్సులు తో ముందుకు సాగుతున్నామని కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దత్తుగానూ,త్వరితగతిన రాజధాని నిర్మాణం లో భాగస్వాములు ఐ, మన రాష్టంలో నే,విద్యా,ఉద్యోగ,ఉపాధులు పొందవచ్చని,అందరూ మన అమరావతి, మన రాష్ట్రం అభివృద్ధి కి కృషిచెయ్యాలని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి కోరారు

# అమెరికా పైలట్లపై ఇరాన్ హంట్.. పట్టిస్తే భారీ రివార్డ్!

**ఏప్రిల్ 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం రెండో నెలలోకి అడుగుపెట్టినా, అది ఎప్పుడు ముగుస్తుందో స్పష్టత లేకుండా ఉంది. ఇదే సమయంలో ఈ యుద్ధంలో అమెరికాకు నష్టాలు పెరుగుతున్నాయన్న వార్తలు వెలువడుతున్నాయి.తాజాగా సౌదీ అరేబియాలో ఉన్న ఖరీదైన రాడార్ వ్యవస్థను ఇరాన్ ధ్వంసం చేసినట్లు సమాచారం. అదే ఘటనలో రెండు అమెరికా యుద్ధ విమానాలను కూడా కూల్చివేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే ఆ విమానాల్లో ఉన్న పైలట్లు చివరి క్షణంలో బయటకు దూకి ప్రాణాలు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఇరాన్ భూభాగంలోనే చోటుచేసుకుంది. దీంతో ఆ పైలట్లను పట్టిస్తే బహుమతి ఇస్తామని ఇరాన్ ప్రకటించింది.“నో హోర్ముజ్, నో డీల్” అంటూ మరోవైపు ఉద్రిక్తత మరింత పెరుగుతోంది.నైరుతి ఇరాన్‌లో ఒక అమెరికన్ యుద్ధ విమాన పైలట్ విమానం నుంచి బయటకు దూకినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. అనంతరం శత్రు పైలట్లను సజీవంగా పట్టుకుని పోలీసులకు లేదా సైన్యానికి అప్పగిస్తే విలువైన బహుమతి ఇస్తామని అధికారిక ప్రకటన విడుదలైంది. అంతేకాకుండా, “వారు కనిపిస్తే కాల్చివేయండి” అనే సందేశం కూడా స్క్రీన్‌పై ప్రదర్శించబడినట్లు సమాచారం. పైలట్లను పట్టించిన వారికి సుమారు 60 వేల డాలర్ల బహుమతి ప్రకటించారు.ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబి ప్రకారం, ఘటన స్థలానికి చేరుకునేందుకు పలువురు స్థానికులు ప్రైవేట్ వాహనాల్లో అక్కడికి వెళ్లారు. అమెరికా పైలట్‌ను గుర్తించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు ప్రయత్నించినట్లు తెలిపింది. అయితే పైలట్‌కు ఎలాంటి హాని కలగకుండా చూడాలని ఇరాన్ సాయుధ దళాలు ప్రజలకు సూచించాయి.ఇక మరోవైపు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ మధ్య ఇరాన్ ప్రాంతంలో ఒక ఎఫ్–35 స్టెల్త్ యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. తస్నిమ్ వార్తా సంస్థ ఒక అమెరికన్ యుద్ధ విమాన శకలాల చిత్రాలను విడుదల చేసింది. ఆ ఘటనలో పైలట్ ప్రాణాలతో బయటపడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని కూడా తెలిపింది.అలాగే యూకేలోని ఆర్ఏఎఫ్ లేకెన్‌హీత్‌కు చెందిన 494వ ఫైటర్ స్క్వాడ్రన్‌కు చెందిన ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగిల్ విమానాన్ని కూడా కూల్చివేశామని ఐఆర్ఐబి వెల్లడించింది. ఘటన స్థలంలో లభించిన శకలాలు దీనికి ధృవీకరణగా నిలుస్తున్నాయని, అయితే పైలట్ల పరిస్థితిపై స్పష్టత లేదని తెలిపింది.



# పల్నాడు జిల్లాలో ఘోర ప్రమాదం.. లారీ కింద పడి దంపతుల మృతి

**క్రైం కౌంటర్ ప్రతినిధి, సత్తెనపల్లి, ఏప్రిల్4:** నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు ఎన్నిసార్లు చెబుతున్నా.. వాహనదారులు వినిపించు కోవడం లేదు. ఏపీలో రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద బైక్ అదుపు తప్పి లారీ కిందపడటంతో వృద్ధ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిరంగిపురం మండలం వేమవరం గ్రామానికి చెందిన అంజయ్య(63), కోటేశ్వరమ్మ(60) దంపతులు ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు బైక్ పై పిడుగురాళ్ల వైపు బయలుదేరారు. సత్తెనపల్లిలోని తాలూకా సెంటర్ వద్దకు చేరుకోగానే బైక్ ఒక్కసారిగా అదుపు తప్పింది. ఆ సమయంలో పక్కనే వెళ్తున్న లారీ కిందకు బైక్ దూసుకుపోవడంతో, లారీ చక్రాలు వారిపై నుంచి వెళ్లాయి. తీవ్ర గాయాల పాలైన అంజయ్య, కోటేశ్వరమ్మలు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

చిలకలూరిపేటలో ఘోర ప్రమాదం..

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పర్చూరు తహశీల్దార్ బ్రహ్మయ్య ప్రయాణిస్తున్న కారు మోపెడ్‌ను ఢీకొట్టిన ఘటనలో.. ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పసుమర్తి గ్రామ సమీపంలోని నూతన నేషనల్ హైవేపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వనపర్తి గ్రామానికి చెందిన సుధాకర్ స్థానిక కోల్డ్ స్టోరేజ్‌లో పనిచేస్తున్నాడు. శనివారం పని ముగించుకుని తన బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్తుండగా, పసుమర్తి హైవే వద్ద వెనుక నుంచి అతివేగంగా వచ్చిన తహశీల్దార్ కారు సుధాకర్ వాహనాన్ని ఢీ కొట్టింది. సుధాకర్ టూవీలర్‌ను కారు సుమారు 300 అడుగుల మేర ఈడ్చుకుపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందారు. చిలకలూరిపేట పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# మెట్రో ప్రయాణికులకు అలర్ట్.. స్మోకింగ్ చేస్తే భారీ జరిమానా!



పార్లమెంట్ తాజాగా పబ్లిక్ ట్రస్ట్ (సవరణ) బిల్లు, 2026ను ఆమోదించింది. ఈ సవరణలతో 79 కేంద్ర చట్టాల్లోని మొత్తం 784 సెక్షన్లలో మార్పులు చేశారు. ముఖ్యంగా వెయ్యికి పైగా చిన్న నేరాలను నేరరహితంగా మార్చారు.అంటే ఇకపై చిన్న తప్పిదాలకు జైలుశిక్ష విధించే పరిస్థితి ఉండదు. వాటికి బదులుగా జరిమానా లేదా హెచ్చరికలతోనే పరిమితం అవుతాయి. కోర్టులపై భారాన్ని తగ్గించడం, ప్రజలు చిన్న విషయాలకే న్యాయపరమైన ఇబ్బందులు పడకుండా ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది పరిపాలనను సులభతరం చేయడంలో కూడా సహాయపడనుంది.మెట్రోలో సిగరెట్ తాగితే..? మెట్రోలు లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో మొదటిసారి సిగరెట్ తాగితే ఇకపై జైలుశిక్ష ఉండదు. అలాంటి సందర్భాల్లో జరిమానా లేదా వార్నింగ్‌తోనే విడిచిపెడతారు. అదే తప్పును పదే పదే చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.వాయు, శబ్ద కాలుష్యానికి సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించినా మొదటి తప్పిదానికి ఫైన్ మాత్రమే విధిస్తారు. అయితే పునరావృతం అయితే కఠిన శిక్షలు తప్పవు. ఈ మార్పుల వల్ల న్యాయవ్యవస్థపై ఒత్తిడి తగ్గి, కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత పాత చిన్న నేరాల కేసులను ఉపసంహరించుకోవాలని కేంద్రం అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. అలాంటి కేసులను గుర్తించి కోర్టుల్లో ఉపసంహరణ కోసం దరఖాస్తులు ఇవ్వాలని సూచించింది. దేశవ్యాప్తంగా సుమారు 5 కోట్ల చిన్న కేసులు పెండింగ్‌లో ఉండగా, వీటిలో చాలా వరకు కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేనివేనని ప్రభుత్వం భావిస్తోంది.

లిప్రధాన మార్పులు:

-57 సెక్షన్లలో జైలుశిక్ష పూర్తిగా రద్దు

-158 సెక్షన్లలో జరిమానా తగ్గింపు

-17 కేసుల్లో శిక్షలను తగ్గింపు

-113 కేసుల్లో జైలు శిక్ష, జరిమానా బదులుగా కేవలం శిక్ష మాత్రమే విధింపు

# క్రైమ్ కౌంటర్ సినిమా


ఆదివారం 05 ఏప్రిల్ 2026





## చిరంజీవితో స్వయంకృషి సినిమా తియ్యడానికి ఆ సంఘటనే కారణం.

ప్రముఖ నిర్మాత ఎడిద నాగేశ్వర రావు తనయుడు ఎడిద రాజా, మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోని ముఖ్యమైన అంశాలను, అల్లు కుటుంబంతో తమ సంస్థ పూర్ణోదయా క్రియేషన్స్‌కు ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ఓ ఇంటర్వ్యూలో వివరించారు. ఎడిద కుటుంబానికి, అల్లు రామలింగయ్య కుటుంబానికి మధ్య దాదాపు అరవై ఏళ్లకు పైగా స్నేహం ఉందని ఎడిద రాజా తెలిపారు. చిరంజీవి, సురేఖల వివాహ సంబంధం కుదర్చడంలో తన తండ్రి ఎడిద నాగేశ్వర రావు కీలక పాత్ర పోషించారని, సురేఖ గారు చిరంజీవిని తొలిసారిగా తమ తాయారమ్మ బంగారయ్య ఫంక్షన్ లోనే చూశారని గుర్తు చేసుకున్నారు. చిరంజీవి వంటి కమర్షియల్ స్టార్ స్వయంకృషి వంటి కథాబలమున్న, వాస్తవిక చిత్రాన్ని చేయడానికి ఎలా అంగీకరించారు అనే ప్రశ్నకు ఎడిద రాజా సమాధానమిస్తూ, చిరంజీవి గొప్పతనాన్ని కొనియాడారు. మొదట సీతాకోకచిలుకలో శరత్ బాబు పాత్రకు చిరంజీవిని అనుకున్నప్పటికీ, అప్పటికే ఆయన విలన్ పాత్రలు తగ్గించి హీరో పాత్రలకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. 1983లో ఖైదీ తర్వాత చిరంజీవికి మాస్ ఇమేజ్ పెరిగిందని తెలిపారు. పసివాడి ప్రాణం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత, చెప్పులు కుట్టుకునే పాత్రలో స్వయంకృషి చేయడం చిరంజీవి కెరీర్‌కు ఒక రిస్క్ అని, కానీ విశ్వనాథ్, ఎడిద నాగేశ్వర రావు పై ఉన్న నమ్మకంతో చిరంజీవి ఈ చిత్రాన్ని చేశారని అన్నారు. పూర్ణోదయా క్రియేషన్స్ గతంలో నిర్మించిన శంకరాభరణం, సాగరసంగమం వంటి చిత్రాల విజయాలు చిరంజీవి నమ్మకానికి కారణమన్నారు. చిరంజీవి స్వయంకృషితో ఎదిగిన వ్యక్తి కావడం వల్ల సినిమాలోని పాత్ర ఆయన నిజ జీవితానికి దగ్గరగా ఉండిందని, అందుకే ఈ చిత్రం బి, సి సెంటర్లలో కూడా అద్భుతంగా ఆడిందని వివరించారు. స్వయంకృషి చిత్రానికి నంది అవార్డు లభించడమే కాకుండా, మాస్కో ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైందని, ఆ సందర్భంగా తన తండ్రి చిరంజీవిని మాస్కోకు తీసుకెళ్లారని ఎడిద రాజా గుర్తుచేసుకున్నారు.

సినిమా హీరోల పారితోషికాల గురించి ప్రస్తావిస్తూ, ఘరానా మొగుడు సినిమాకు చిరంజీవికి కోటి రూపాయల పారితోషికం ఇచ్చింది తమ సంస్థేనని ఎడిద రాజా తెలిపారు. 1.25 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని తనకు గుర్తుందని తెలిపారు. అప్పటి వరకు హీరోలు సినిమా డిస్ట్రిబ్యూషన్ ఏరియాలు, ముఖ్యంగా నైజాం టెరిటరీ తీసుకునే సంప్రదాయం ఉండేదని, కానీ తమ తండ్రి చిరంజీవికి నేరుగా ఇంత పెద్ద మొత్తాన్ని చెల్లించి, ఆయన్ను కోటి రూపాయల హీరోగా నిలిపారని చెప్పారు. ఆ సమయంలోనే చిరంజీవి గురించి ఇండియా టుడే మ్యాగజైన్‌లో "బిగ్గర్ దెన్ బచ్చన్" అనే కవర్ ఆర్టికల్ వచ్చిందని, అది ఇటీవల వైరల్ అయిందని గుర్తుచేశారు. గ్యాంగ్ లీడర్ చిత్రానికి ఒకే రోజు నాలుగు చోట్ల ఫంక్షన్లు నిర్వహించారని, ఆ సమయంలో తామందరం రైళ్లు, హెలికాప్టర్లు, విమానాలలో ప్రయాణించి పాల్గొన్నామని గుర్తు చేసుకున్నారు. మాస్టర్ సినిమా వైజాగ్‌లో 175 రోజులు ఆడటం, అత్తకి యముడు అమ్మాయికి మొగుడు చిత్ర ఫంక్షన్ రాజమండ్రిలో పంటు మీద ఏర్పాటు చేసి తుఫాను కారణంగా ఎదుర్కొన్న అనుభవాన్ని కూడా ఎడిద రాజా పంచుకున్నారు.



## పుచ్చకాయ గింజలు మింగితే నిజంగా కడుపులో మొక్క మొలుస్తుందా?



వాస్తవానికి పుచ్చకాయ గింజలు మింగడం వల్ల ఎటువంటి ముప్పు ఉండదు సగటున అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజల్లో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు, ఖనిజాలు నిండి ఉన్నాయి. మనం వ్యర్థాలుగా భావించే ఈ విత్తనాలు ఒక రకమైన 'ఆరోగ్య శక్తి కేంద్రాలు' అని పరిశోధనలు చెబుతున్నాయి. మరి ఈ విత్తనాల వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

కడుపులో మొక్క మొలుస్తుందా?

చిన్నప్పుడు మనం పుచ్చకాయ గింజలను మింగినప్పుడు, అవి కడుపులో మొలకెత్తి నోటి నుంచి బయటకు వస్తాయనే భయాలు ఉండేవి. కానీ ఇది కేవలం ఒక భ్రమ మాత్రమే. మన కడుపులోకి వెళ్ళిన గింజలు జీర్ణక్రియలో భాగంగా పూర్తిగా జీర్ణమైపోతాయి. కాబట్టి గింజలు మింగితే మొక్క మొలుస్తుందనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

గుండె ఆరోగ్యానికి రక్షణ కవచం

పుచ్చకాయ గింజలలోని మెగ్నీషియం మరియు పొటాషియం గుండె ఆరోగ్యానికి ఎంతో కీలకం. మెగ్నీషియం రక్తపోటును (బీపీ) నియంత్రించడంలో మరియు గుండె కొట్టుకోవడాన్ని స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనాల ప్రకారం, ఈ విత్తనాలు గుండెను తీవ్రమైన ప్రమాదాల నుండి కాపాడతాయి.

రోగనిరోధక శక్తి, ఎముకల బలం

వీటిలో ఉండే జింక్ మన శరీర రోగనిరోధక శక్తిని పెంచి జలుబు, ఫ్లూ వంటి కాలానుగుణ వ్యాధుల నుండి కాపాడుతుంది. అలాగే కాల్షియం మరియు రాగి ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీనివల్ల వయసు పెరిగే కొద్దీ వచ్చే కీళ్ల నొప్పులు మరియు ఒళ్లు నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది.

చర్మం, జుట్టు సౌందర్యం

కేవలం ఆరోగ్యానికే కాదు, అందాన్ని కాపాడుకోవడానికి కూడా ఇవి మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి ముడతలు, మొటిమలను నివారిస్తాయి. ఇందులోని ప్రొటీన్ మరియు ఐరన్ జుట్టు కుదుళ్లను బలపరిచి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. పుచ్చకాయ ఆకులలోని మెలనిన్ జుట్టును సహజంగా నల్లగా ఉంచడానికి దోహదపడుతుంది.

గమనిక: ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. ఆహారంలో ఏవైనా మార్పులు చేసే ముందు లేదా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి.

## గ్లాసుడు నీళ్లలో ఓ స్పూన్ నానబెట్టి తాగితే ఉంటుంది సామీ.



వేసవి మండే ఎండల్లో ఉపశమనం కోసం చాలా మంది శీతలపానియాలు తాగేందుకు ఆసక్తి చూపుతారు. వేడి కారణంగా తలెత్తే డీహైడ్రేషన్, అలసట, నీరసం, ఒళ్ళు నొప్పులు, వడదెబ్బ, జీర్ణ సమస్యలు వంటి అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. అందువల్ల ఈ సమయంలో ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ తీసుకోవాలి. ఇటువంటి పరిస్థితులలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి, డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడటానికి కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ వంటి సీజనల్ పండ్లను తీసుకోవాలి. వీటితోపాటు ఈ వేడి వేసవిలో సోంపు గింజల నీటిని కూడా తాగవచ్చు. ఇవి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా అందిస్తాయి.

వేసవిలో సోంపు నీటిని ఎందుకు తాగాలంటే..

ఆయుర్వేదం ప్రకారం వేసవిలో శరీరంలో 'పిత్త దోషం' పెరిగి వేడి, వాపు, ఎసిడిటీకి కారణమవుతుంది. సోంపుకు చల్లదనాన్నిచ్చే గుణాలు ఉండటం వల్ల, అది పిత్తాన్ని సమతుల్యం చేస్తుంది. కాబట్టి, వేసవి కాలంలో ప్రతిరోజూ ఉదయం పరగడుపున సోంపు నీటిని తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉండి, వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది. ఇది మండుటెండలో కూడా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.

సోంపు నీటి వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది: వేసవిలో ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం మరియు కడుపు నొప్పి వంటి సమస్యలు సర్వసాధారణం. సోంపు నీళ్లు ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు జీర్ణక్రియను మెరుగుపరిచి, కడుపును తేలికగా ఉంచుతాయి. శరీరాన్ని చల్లబరుస్తుంది

సోంపుకు సహజంగా చల్లదనాన్నిచ్చే గుణాలు ఉన్నాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గి, వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడుతుంది. కాబట్టి మండు వేసవిలో బయటకు వెళ్లే ముందు సోంపు నీటిని తాగడం మంచిది.

శరీరానికి తేమ

నీటిలో కొన్ని సోంపు గింజలను కలపడం వల్ల దాని రుచి మెరుగుపడుతుంది. సోంపు నీరు శరీరానికి తేమను అందిస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచడానికి, కణాల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

శరీరాన్ని శుద్ధి చేస్తుంది

సోంపు నీళ్లు శరీరం నుంచి విషపదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలను శుభ్రపరుస్తుంది. తద్వారా స్పష్టమైన, కాంతివంతమైన చర్మాన్ని అందిస్తుంది.

బరువు అదుపు

మీరు త్వరగా బరువు తగ్గాలనుకుంటే వేసవిలో సోంపు నీటిని తప్పకుండా తాగాలి. ఇది మీ జీవక్రియను వేగవంతం చేసి, ఆకలిని నియంత్రిస్తుంది.

చర్మం -- జుట్టుకు కూడా ప్రయోజనకరం

సోంపులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు దండిగా ఉంటాయి. ఇది చర్మం కాంతిని పెంచి, జుట్టును మూలాల నుంచి బలపరుస్తుంది.

సోంపు నీటిని ఎలా తయారు చేయాలి?

ఒక టీస్పూన్ సోంపు గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టాలి. ఈ నీటిని వడకట్టి ఉదయం పరగడుపున తాగాలి. కావాలనుకుంటే ఈ నీటిని వేడి చేసుకుని కూడా తాగవచ్చు. ఇందులో కొద్దిగా తేనె, నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు. అలాగే సోంపు గింజలు, రాతి చక్కెరను నూరి ఈ పొడిని చల్లటి నీటిలో కలిపి, అందులో కొద్దిగా నిమ్మరసంతో కలిపి తాగవచ్చు.

## బంగ్లాదేశ్ పర్యటనకు కోహ్లీ, రోహిత్.. వన్డే సిరీస్‌కు రంగం సిద్ధం

గతేడాది టీ20 ప్రపంచకప్ సమయంలో భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ జట్టు భారత్‌కు రావడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. దీనివల్ల ఆ జట్టు టోర్నీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అయితే, ప్రస్తుతం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డులో నాయకత్వ మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉండటంతో పరిస్థితులు మారుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు నజ్ముల్ హసన్ ప్రభావం తగ్గుతుండటంతో, భారత్‌తో స్నేహపూర్వకంగా ఉండే కొత్త నాయకత్వం వచ్చే అవకాశం ఉంది. ఇది రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను మళ్ళీ పట్టాలెక్కించేందుకు దోహదపడనుంది.

తాజా నివేదికల ప్రకారం, గతేడాది వాయిదా పడిన ద్వైపాక్షిక సిరీస్‌ను ఈ ఏడాది చివరలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ పర్యటనలో భాగంగా భారత్ మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. 2027 ఆసియా కప్ కంటే ముందే ఈ సిరీస్ జరిగేలా షెడ్యూల్ ఖరారు చేస్తున్నట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ ఆటగాళ్లు బంగ్లాదేశ్ గడ్డపై అడుగుపెట్టనుండటంతో అక్కడి అభిమానుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఐపీఎల్ ప్రసారాలపై మారిన వైఖరి..


ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి తొలగించారనే కారణంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఐపీఎల్ 2026 ప్రసారాలపై నిషేధం విధించింది. అయితే, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించే యోచనలో ఉంది. భారత్‌ను ప్రసన్నం చేసుకునేందుకు ఐపీఎల్ ప్రసారాలపై నిషేధాన్ని ఎత్తివేసే అవకాశం ఉంది. అయితే, గతంలో చెల్లింపుల జాప్యం కారణంగా అధికారిక ప్రసారకర్తలతో ఒప్పందాలు రద్దవ్వడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. నిషేధం ఎత్తివేసినా, ప్రసారం చేసేందుకు సరైన వేదిక దొరకడం సవాలుగా మారింది.

ప్రభుత్వ అనుమతి కోసం నిరీక్షణ..

క్రికెట్ పరంగా సంబంధాలు మెరుగుపడాలని బంగ్లాదేశ్ కోరుకుంటున్నప్పటికీ, దీనిపై తుది నిర్ణయం భారత ప్రభుత్వానిదే. కేవలం క్రీడలే కాకుండా, దౌత్య, భద్రతా అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో బంగ్లాదేశ్ వ్యవహరించిన తీరును దృష్టిలో ఉంచుకుని, ఈసారి టీమ్ ఇండియా భద్రత విషయంలో బీసీసీఐ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించనుంది. ఈ పర్యటన ఖరారైతే రెండు పొరుగు దేశాల మధ్య క్రికెట్ పోరు మళ్ళీ మొదలైనట్లే.

మ్యాచ్‌ల తాత్కాలిక షెడ్యూల్..

సవరించిన షెడ్యూల్ ప్రకారం, టీమ్ ఇండియా 2026 ఆగస్టు చివరిలో బంగ్లాదేశ్‌కు




చేరుకునే అవకాశం ఉంది. మ్యాచ్‌లు సెప్టెంబర్ ప్రారంభంలో జరుగుతాయి. నివేదికల ప్రకారం, తొలి వన్డే సెప్టెంబర్ 1న, ఆ తర్వాత రెండో వన్డేలు సెప్టెంబర్ 3న, మూడో వన్డేలు సెప్టెంబర్ 6న జరగనున్నాయి.

టీ20ఐ సిరీస్ సెప్టెంబర్ 9న ప్రారంభం కాగా, మిగిలిన మ్యాచ్‌లు సెప్టెంబర్ 12, 13 తేదీలలో జరుగుతాయి. ఈ తేదీలను ఇంకా అధికారికంగా ధృవీకరించనప్పటికీ, ఈ పర్యటన ఎలా సాగుతుందనే దానిపై ఇవి ఒక స్పష్టమైన అవగాహనను ఇస్తున్నాయి. ఈ సిరీస్ అనుకున్న ప్రకారం జరిగితే, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోవచ్చు. ఎందుకంటే, బంగ్లాదేశ్‌లో ఈ రెండు దేశాల మధ్య జరిగే మొట్టమొదటి ద్వైపాక్షిక టీ20ఐ సిరీస్ ఇదే అవుతుంది.


Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 . email:kvp6858@gmail.com, website :www.crimecounter.In